# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శుక్రవారం

13.02.2026


## ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి పై కీలక సమావేశం

- ఎండాకాల త్రాగునీటి ఎద్దడి నివారణకు ఎల్కతుర్తి మండలంలో ముందస్తు ప్రణాళిక సమావేశం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**


రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ముందస్తు కార్యాచరణ ప్రణాళికపై కీలక సమావేశం నిర్వహించబడింది మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ సమావేశానికి అధ్యక్షత వహించారు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు అలాగే అనిల్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్), శ్రీనివాస్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గ్రిడ్), సిహెచ్ రవి (మండల పంచాయతీ అధికారి), అనురాగ్ (ఏఈ, ఆర్డబ్ల్యూఎస్) హాజరయ్యారు సమావేశంలో గ్రామాల వారీగా త్రాగునీటి వనరుల ప్రస్తుత స్థితి, బోర్లుమోటార్ల పనితీరు, మరమ్మత్తుల అవసరం, ప్రత్యామ్నాయ వనరుల వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎండాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, గ్రామ స్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి"




## వినాయక దేవాలయ వార్షికోత్సవం పాల్గొన్న స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల కోణార్క్ హాస్పిటల్ ఎదురుగా సోనా బను మోహన్ గేటెడ్ కమ్యూనిటీ వారి ఆహ్వానం మేరకు వినాయకుడు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఆ వినాయకుడి కి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు...అదె విధంగా ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన హోమం మరియు ఇతర పూజ కార్యక్రమాల్లో సైతం పాల్గొన్నారు .అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు పి.నరసింహారెడ్డి, కోరే ఆనంద్, రాయపు రెడ్డి, వెంకటేష్, కిరణ్ కుమార్ ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ వీధిలో దొంగతనం

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని ఇటీవల దొంగతనాలు పెరిగిపోతున్నాయని పట్టణ ప్రజలు అంటున్నారు. దేవరకొండ పట్టణంలోని ఒకటో వార్డు ముత్యాలమ్మ బజార్లో పగిళ్ళ మణెమ్మ భర్త వెంకటయ్య. ఇంట్లో గుర్తుతెలియ వ్యక్తులు దొంగతనానికి పాల్పడి అర్థ తులం బంగారం పదివేల నగదును అపహరించారు.. బాధితురాలు తెలిపిన వివరాలిలా.. పగిళ్ల మణెమ్మ బుధవారం రాత్రి అదే బజార్లో ఉన్న తన బిడ్డ ఇంటికి వెళ్లింది. అదే అదునుగా భావించిన దొంగలు వెనక నుండి ఉన్న తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. బాధితురాలు తనకు న్యాయం చేయాలని దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందించి ఆశ్రయించారు..

## రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు

పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం

సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరివార్త:**

రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. పక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.

## సరైన మార్గదర్శకత్వంతోనే

# ఉజ్వల భవిష్యత్తు

- ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద
- ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్లోని పద్మావతి కన్వెన్షన్ లో ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రత్యేక కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు సరైన మార్గదర్శకత్వంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని తెలిపారు. చిన్న వయసులోనే లక్ష్య నిర్ధారణ చేసుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల భయం (జు×ఖుఎ ాూఅ×అవీఎ)ను ఎలా అధిగమించాలి, పదవ తరగతి అనంతరం సరైన కెరీర్ మార్గం ఎంపిక, పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానాలు, ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ తర్వాత అకాడమిక్ ప్రణాళిక, ఇంజనీరింగ్ మరియు వైద్య రంగాలలో అవకాశాలు, పోటీ పరీక్షలకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిపుణులు అవగాహన కల్పించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా విద్యారంగానికి తనవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు..ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ వో జెమినీ కుమారి, మోటివేషనల్ స్పీకర్ బాలలత మల్లవరపు, ట్రస్మా అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, ట్రస్మా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్, చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, దయాకర్, వివిధ పాఠశాలల కరెస్పాండంటులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ విజయ్ రామ్ రెడ్డి, విజయ్ రామ్ రెడ్డి, కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, శివ నాయక్, తారా సింగ్, మహేష్, చందు గౌడ్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, మాక్సూద్ భాయ్, వేణు యాదవ్, సిద్ధికి, అబ్దుల్ వహీద్, ఆరవ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గెలవబోయే కౌన్సిలర్లకు బీసీ సేన శుభాకాంక్షలు

- చావు రాస్తాగా మారిన షాద్‌నగర్ చౌరస్తా
- విస్తరణపై తొలి తీర్మానం చేయాలి
- జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**షాద్ నగర్**

షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారిందని, లెక్కలేనన్ని ప్రాణనష్టాలు చోటుచేసుకున్న నేపథ్యంలో తక్షణమే చౌరస్తా విస్తరణకు చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.రేపు గెలవబోయే కౌన్సిలర్లకు బీసీ సేన తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ... కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న ప్రజాప్రతినిధులు ప్రజల ప్రాణ రక్షణను ప్రథమ కర్తవ్యంగా భావించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...షాద్‌నగర్ చౌరస్తా ప్రస్తుతం 'చావు రాస్తా'గా మారిపోయింది. రోజు రోజుకూ వాహన రద్దీ పెరుగుతున్నా, రహదారి విస్తీర్ణం మాత్రం ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఎన్నో కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయాయి.ఇకపై ఒక్క ప్రాణం కూడా పోకుండా చర్యలు తీసుకోవడం ప్రజాప్రతినిధుల తొలి బాధ్యత కావాలని పేర్కొన్నారు.కౌన్సిలర్ల తొలి తీర్మానంగా షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ అంశాన్ని అజెండాలో చేర్చి చర్చించి,తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.రహదారి విస్తరణతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, జీబ్రా క్రాసింగ్‌లు, స్ట్రీట్ లైట్స్, సీసీ కెమెరాలు వంటి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా... విస్తరించిన చౌరస్తాకు మైత్రి రాస్తా" (స్నేహపూర్వక రాస్తా) అని పేరు పెట్టాలని సామాన్య ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు. "ఇది కేవలం రహదారి మార్పు మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలను కాపాడే సంకల్పానికి ప్రతీక.మైత్రి రాస్తా ప్రజల ఐక్యత, భద్రత, బాధ్యతలను ప్రతిబింబించాలని ప్యాట జయ శ్రీకాంత్ పేర్కొన్నారు.ప్రజల ప్రాణ రక్షణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని బీసీ సేన తరఫున ఆమె విజ్ఞప్తి చేశారు




## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- తెలంగాణరాష్ట్ర రైతసంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 12**

మునగాల:నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని యజమానులు వద్దా బానిసలుగా మార్చే విధంగా ట్రేడ్ యూనియన్ హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి.గురువారం కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సవస్యను పరిష్కరించాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, సిఐటియు జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీతా రాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సారెడ్డి రెడ్డి రాఘవరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు సోమపంగు జానయ్య,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా కొక్కిరేణి రోడ్డు అండర్ పాస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులుమాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు



ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ఫ్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు,కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కోరినారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు ఆరే రామకృష్ణారెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాకమిటీ సభ్యులు కోల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రైతుసంఘం నాయకులు బాలకృష్ణారెడ్డి, జిపి వర్కర్స్ జిల్లా నాయకులు ఎల్. నాగార్జున, ఎం వెంకన్న, హమాలీ వర్కర్స్ నాయకులు ఏ మైసయ్య గౌడ్, బి రవి, రేణుక, ఉదయమ్మ, రాములమ్మ, నాగలక్ష్మి, కెవిపిఎస్ జిల్లానాయకులు నందిగామ సైదులు, కిన్నెర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్, చింతల్ ఆధ్వర్యంలో "భాగ్యరథి బాన్‌వోయేజ్ బాష్2026"







**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భాగ్యరథి డిగ్రీ కాలేజ్, చింతల్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ మరియు ఫేర్‌వెల్ పార్టీ సందర్భంగా "భాగ్యరథి బాన్‌వోయేజ్ బాష్2026" కార్యక్రమాన్ని భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగ్యరథి విద్యాసంస్థల డైరెక్టర్లు నెవలి వెంకట రెడ్డి గారు, కూచిపూడి రామకృష్ణ గారు, నల్ల జై శంకర్ గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అకుల సతీష్ గారు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ గారు, అధ్యాపకులు, మొదటి, రెండో, మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెవలి వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. భాగ్యరథి సంస్థలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికే ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తాయని తెలిపారు. కూచిపూడి రామకృష్ణ గారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్ధారించుకుని, నిరంతర శ్రమతో ముందుకు సాగితే విజయాలు తథ్యమని అన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు విద్యార్థులే రేపటి నాయకులని పేర్కొంటూ, ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులుగా మారాలని పిలుపునిచ్చారు.

గౌరవ అతిథి అకుల సతీష్ గారు మాట్లాడుతూ కళాశాల వాతావరణం విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు మరపురాని జ్ఞాపకాలుగా నిలుస్తాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ ప్రతిభను ప్రోత్సహించడమే భాగ్యరథి డిగ్రీ కాలేజ్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రికెట్, ఖో-ఖో, షటిల్, త్రోబాల్, అలాగే చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ టోర్నమెంట్లలో విజేతలు మరియు రన్నర్స్‌కు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మిస్టర్ ఫ్రెషర్ & మిస్ ఫ్రెషర్, అలాగే మిస్టర్ భాగ్యరథి & మిస్ భాగ్యరథి పోటీలతో కూడిన రాంప్ వాక్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం, ఐక్యతను పెంపొందిస్తూ అత్యంత విజయవంతంగా ముగిసిందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

# జీడిమెట్ల,గాంధీనగర్ పారిశ్రామిక వాడల్లో సమ్మె విజయవంతం

- కార్మిక సంఘం నాయకుల, కార్మికుల ప్రదర్శన.

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బీజేపీ తెచ్చిన నూతన లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని దేశవ్యాప్తంగా జాతీయ కార్మికులు సంఘాల పిలుపు మేరకు నేడు జీడిమెట్ల,గాంధీ నగర్ పరిశ్రమిక వాడల్లో పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ ఇవ్వడం వల్ల కార్మికులు సమ్మె లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యడం జరిగింది. షాపూర్ నగర్ లో జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి నాయకత్వం వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సిఐటియు నాయకులు అంజయ్య టియుసిఐ నాయకులు ప్రవీణ్ ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు పద్మక్కలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందులో భాగంగానే నూతన లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి 100 సంవత్సరాల క్రితం సాధించుకున్నటువంటి ఎనిమిది గంటల పని దినం ఉద్యోగ భద్రత యూనియన్ల ఏర్పాటు జీతభత్యాల కొరకు సంప్రదింపులు లాంటి అనేక చట్టాలను నిర్వీర్యం చేసి కంపెనీ యాజమాన్యాలకు అధికారమిచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయానికి గురై చేస్తున్నారని, కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల వారికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది



అసంఘటిత కార్మికులు పాల్గొంటున్నారని ఇది మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక లాంటిదని వెంటనే నూతన లేబర్ కోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు జీడిమెట్ల లోని అనేక పారిశ్రామిక ప్రాంతాలకు తిరిగి కార్మికులను బందులో పాల్గొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నరసింహారెడ్డి, బక్కరి మల్లేష్, గుర్రప్ప, కే శ్రీనివాస్, పి శ్రీనివాస్, రమేష్,భీమేష్, మహేందర్, యాగంటి, మజ్జి గౌరీ, సిఐటియు నాయకురాలు స్వాతి, ఆంజనేయులు టి సి ఐ నాయకులు రాంబాబు తో పాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.పి.రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ"

- ఇంటికి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**
**ఫిబ్రవరి 12**

మునగాల:కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కర్ల రాజేష్ సంతాప సభకు హాజరై తిరుగు ప్రయాణంలో తోగరాయి గ్రామంలోని, ఎం.ఎస్.పి.రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ఇంటికి వచ్చిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ, ఈసందర్భంగా ఎం.ఎస్.పి. రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు వచ్చిన తర్వాత తొలిసారిగా మాగ్రామానికి మా ఇంటికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈసందర్భంగా కుటుంబ సభ్యులను అందరిని పలకరించి కాసేపు విశ్రాంతి తీసుకొని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మరింత స్ఫూర్తితో, పనిచేయాలని ఈ సందర్భంగా కృష్ణ మాదిగ కోరారు, వారి వెంట ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాఅధికారప్రతినిధి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్,జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ, ఎం.ఎస్.పి. జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం.ఎస్.ఎఫ్.జిల్లా ఇన్చార్జి పందిటి నవీన్ కుమార్ మాదిగ, తొగరాయి గ్రామశాఖ ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎలమర్తి రాము,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

## లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 నీలగిరివార్త:**

కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబె కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

# కార్మిక చట్టాల కునిరసనగా బంద్

## తెలంగాణలో పలుచోట్ల ఆందోళన

**హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరివార్త:**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సేవలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ఎక్కడికక్కడే బస్సులు, కార్లు, ఆటోలను అడ్డుకున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలువరించి ప్రయాణికులను దించేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల కాలి నడకనతో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ప్రజలను వేడుకుంటున్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య చర్యతో పనులు నిలిచిపోయాయి. కాగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. సమ్మె కారణంగా బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, జాతి వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు జనవరి 9న కొన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

## అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలిముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరివార్త:**

భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

## శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరివార్త:**

హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన భవనాలను సీజ్ చేసిన అధికారులు

మల్కాజిగిరి నీలగిరి వార్త

మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్-5 పరిధిలోని గౌతమ్ నగర్, నరసింహ రెడ్డి నగర్,పివిఎన్ కాలనీ లలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పలు భవనాలన టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి శ్రీనివాసరావు వారి బృందంతో కలిసి ప్లాన్లకు విరుద్ధంగా అనధికారికంగా చేపట్టిన భవన నిర్మాణాలను యు/ఎస్ 461-ఎ ఆఫ్ జిహెచ్ఎంసి ఆ 1955 కింద నిర్మాణాలకు బ్యానర్ లను ఏర్పాటు చేసి సీజ్ చేసినట్లు టౌన్ ప్లానింగ్ అధికారుల తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.




# గెలుపు పై ఎవరికి వారే ఆశలు, అంచనాలు

## - గెలుపు ఎవరిదో మరి!



తాండూరు మున్సిపల్ కార్యాలయం

తాండూరు,ఫిబ్రవరి 12 నీలగిరి వార్త : తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు పై ఎవరికి వారే ఆశలు పెట్టుకొని , అంచనాలు వేసుకుంటున్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు చేయనున్నారు. ఇప్పటికే అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలు ఎన్నికల పోటీల్లో నిలిచాయి. తాండూర్ మున్సిపల్ పరిధిలో 36 వార్డులు ఉండగా 135 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఎవరికి వారే పార్టీలపరంగా గట్టి ప్రచారం చేయడంతో పాటు డబ్బు మద్యం, పంప కాలు కూడా చేపట్టారు. అయితే ఎన్నికల ఫలితాలకు ఒకే రోజు సమయం ఉండ టంతో ఎలాగైనా గెలుస్తామని నమ్మకంతో ఆయా పార్టీల అభ్యర్థులు నమ్మకంతో లెక్కలు వేసుకుంటున్నారు. వాళ్ళ అంచ నాల ప్రకారం గెలుపు సాధిస్తారా? లేక లెక్కలు తారుమారు అవుతాయా? అనేది అభ్యర్థులు అంచనాలు వేసుకుంటున్నారు. అయితే తాండూర్ మున్సిపల్ లో ఎలాగైనా జెండా ఎగరేస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధీమాతో ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత వల్ల గెలుపు మాదే అని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ నుంచి ఎంతమంది కౌన్సిలర్ అభ్యర్థులు గెలు పొందుతారని అంచనాలు వేసుకుం టున్నారు. అభ్యర్థులు వేసుకుంటున్న అంచనాలు అనుకూలంగా వస్తాయా? తారుమారు అవుతాయా? అనే సందేహాలు అభ్యర్థులను తికమక పెడుతున్నాయి. బయట కనిపించేందుకు గంభీరంగానే ఉన్నప్పటికీ లోలోపల అభ్యర్థులు భయ ంతో బిక్కుబిక్కుమంటున్నారు. మరి కొన్ని గంటలలో ఎన్నికల ఫలితాలు వెలువడను న్నాయి. ఏ పార్టీకి ఎన్ని కౌన్సిలర్ సీట్లు వస్తాయనేది ఫలితాలు వెలువడిన తర్వాత తెలుస్తుంది.

# దయానంద సరస్వతి జయంతి సందర్భంగా విద్యార్థులకు విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

మియాపూర్ నీలగిరి వార్త

మహర్షి దయానంద సరస్వతి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక మియాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అట్లీపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అట్లీపల్లి రామప్రభు, చైర్మన్ అట్లీపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ వారు ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు,పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, స్కేల్స్ తదితర పరీక్షా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, రాబోయే కాలంలో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్పి టీమ్ సభ్యులతో పాటు ముఖ్య అతిథిగా స్థానిక నాయకులు, సంఘ సేవకులు ఓంప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే పాఠశాల హెడ్మాస్టర్ వసుంధర దేవి , ప్రీ-ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ హస్సేన్ గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకుంది.




# బహుజన వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

హైదరాబాద్ నీలగిరి వార్త.



చిక్కడపల్లి టియుజేఏసి కార్యాలయం నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డు మీదుగా లేబర్ కార్యాలయం వరకు మతోన్మాద, కార్పొరేట్ కరణకు వ్యతిరేకంగా నినదిస్తూ కదం తొక్కిన కార్మికవర్గం.మతతత్వ కార్పొరేట్, పెట్టుబడి దారి శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా ప్రధాని మోదీ బీజేపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మరియు విద్యుత్ సవరణ చట్టం-2025, వి.బి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని 2026, ఫిబ్రవరి-12, గురువారం రోజున చేపట్టిన అఖిల భారత సమ్మె సందర్భంగా టియుజేఏసి అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి అధ్యక్షతన బహుజన, వామపక్ష కార్మిక సంఘాలలోని బాగస్వామ్య సంస్థలు పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిస్టు జే.వి.సి కోల జనార్ధన్, కె. హెచ్.పి.ఎస్. చర్మల చంద్రన్న ప్రసాద్, ఏ.ఐ.సి.టి.యు. అనిల్ కుమార్, శివాణి, ఎం.రాజు వై.రాంబాబు, పల్లె మురళి, కన్నా శ్రీనివాస్ , యాదగిరి రావు, తిరుమలయ్య, ఎస్.బి.ఎస్.కె.ఎస్. ఎస్. కుమార్, గడిపే చంద్రమౌళి, ఏ.ఐ.ఎఫ్. డి.డబ్ల్యు. ఏ.పుష్ప, తాండ్ర కళావతి కుంభం సుకన్య, ఏ.ఐ.డబ్ల్యు. టి.యు. ఝాన్సీ, పి.ఓ.డబ్ల్యు(విముక్తి) పెర్క సునీత, టియుజేఏసి రంగారెడ్డి, హరిప్రసాద్, అడ్వకేట్ దామోదర్ రెడ్డి, జర్నలిస్ట్ మోహన్ బైరాగి, సినిమా వేదిక లారా, టియుసిఐ భాశీం, బుజేందర్, లలిత, సుజి, కళాకారులు రాజేష్, రాణి, సుచ రిత, రేణుక ఇతర ప్రజా సంఘాలకు చెందిన నేతలు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం లేబర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందిం చారు. సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యిందని ప్రకటించారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమలు పరచడం కార్మికవర్గానికి తీవ్ర హానికరమని ఎత్తిచూపారు. కంపెనీ యజ మానులకు, పెట్టుబడి దారులకు లాభదాయ కరమైన ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలను, చట్టాలను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నంపెట్టె రైతు వ్యతిరేక చట్టాల అమలులో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ మయం చేసే కుట్రలోనే భాగం అని స్పష్టం చేశారు. ఇది దేశ ప్రజల ఆహారభద్రతకు పెను ప్రమాదకరమని, ఇలాంటి రైతు, ప్రజా వ్యతిరేక చర్యలను యావత్ ప్రజానీకం ముక్త కంఠంతో తిప్పి కొట్టాలని దేశ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు-2025, రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై సంఘటితంగా పోరాడాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి భద్రతకు, 8 గంటల పనివిధానం అమ లుకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, కనీస వేతనాల పెంపుదలకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. మనువాద బ్రాహ్మణీయ, కార్పొ రేట్ విధానాలు వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు,అసంఘటిత కార్మిక హక్కుల పరిరక్షణ, మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు ఐక్య ఉద్యమాలను తీవ్ర పర్చాల్సిన అవసరం నేడు యావత్ భారత సమాజంపై ఉందని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన గుర్ల తిరుమలేష్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, సీనియర్ నేత గుర్లతిరుమలేష్ జన్మదిన సందర్భంగా గురువారం నందినగర్ లో మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ కి మీలాంటి యువకులదే ప్రధాన పాత్ర ఉంటుందని రాబోయే రోజుల్లో మంచి మంచి అవకాశాలు మీలాంటి యువకులకే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్ బాబు, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వ్యక్తుల దోమలనివారణ పిచికారి పై జి హెచ్ ఎం సి చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మన్నేపల్లి సాంబశివరావు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జి హెచ్ ఎం సి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు చేరువ అవ్వటం కోసం మియాపూర్ డివిజన్ లో మేము న్నాం అంటూ ముందుకు వస్తున్న కొందరు నాయకులు చేస్తున్న వింత ధోరణి దోమల నివారణ రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు మన్నేపల్లి సాంబశివరావు అన్నారు. ఇన్నాళ్లు ప్రజల బాగోగులు పట్టించుకోని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామని భ్రమలో రోజుకో నాయకుడు వచ్చి దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడు తున్నారని ఆరోపించారు. డ్రైనేజ్ క్లీనింగ్ కాలనీలలో పేరుకుపోయిన చెత్త, దుమ్ము ఎత్తివేత పనుల పేరుతో డ్రైనేజ్ క్లీనింగ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలు తీర్చాల్సిన మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే , కార్పొరేటర్ గా గెలిచిన నాయకులు చేయవలసిన పనులు ప్రజల బాగోగులు చూడవలసిన మునిసిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిం చారు. మునిసిపల్ కు సంబంధం లేని వ్యక్తులు బయట వ్యక్తులు నకిలీ రసాయ నాలు పిచికారి చేస్తుంటే ఎమ్మెల్యేగా ఉన్నత పదవిలో ఉండి రిబ్బన్ కటింగ్లు దోమల ముందు యంత్రాలను ప్రారంభించడం జరుగుతుంది. ఇట్టి పనుల్లో అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏమైనా రోగాలు వ్యాపించి ఇబ్బందులు ఎదు ర్కొంటే బాధ్యులు ఎవరని అనుమానం వ్యక్తం చేయటం జరిగింది. స్వార్థ ప్రయోజనాలకోసం ప్రజల ప్రాణా లతో చలగాటలు చేయటం మంచిది కాదని హెచ్చరిస్తున్నా. రకరకాల రసా యనాలు పిచికారి చేస్తుంటే ప్రజల రోగాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ అధికారులు చేయాల్సిన పనులు ప్రైవేటు వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా అధికారులకు బాధ్యత లేదా వీటిపై విచారణ జరపాలని ప్రజల తరఫున డిమాండ్ చేశారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కృష్ణారెడ్డి లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమిషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు ఆమె తెలిపారు అని రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు.



# క్రైమ్ న్యూస్

- తండ్రిని చంపిన తనయుడు.
- అరెస్టు చేసిన పోలీసులు...రిమాండ్ కు తరలింపు.
- వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్.

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్,ఫిబ్రవరి 12:




మద్యం తాగించి,తండ్రిని నీటి గుంతలలో పడదోసిన కొడుకు హత్య సంఘటన ఫరూక్ నగర్ మండలంలో చోటుచేసుకున్నది.మృతుని భార్య మోగావత్ సోనీ ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఫరూక్ నగర్ మండలం దేవునిబండ తండాకు చెందిన మోగావత్ బాలు(43),మోగావత్ సోనీలకు ఒక కూతురు,కుమారుడు మోహన్(19)వయస్సు గుండు ఉన్నారు.ఎవరి పనులు చేసుకుంటూ వారు హాయిగా జీవిస్తున్నారు...

హత్యకు దారి తీసిన కారణాలు.

తండ్రి పేరుమీద ఉన్న 5 గుంటల భూమిని చెల్లెలు పెళ్లి కోసం అమ్మాలని తనయుడు తండ్రిని అడగగా,అందుకు తండ్రి నిరాకరించడంతో ఇద్దరి మధ్య గతంలో గొడవలు జరిగాయని ఫిర్యాదులో తెలిపారు.

చిక్కాడు ఇలా...

అయితే ఎవరైనా హంతకుడు గానీ దొంగ గానీ ఎక్కడో ఏదో చిన్న పొరపాటు లేక తప్పు చేసి దొరికిపోతారు.ఇక్కడ కూడా అదే జరిగింది.మృతుని భార్య మోగావత్ సోనీ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తుండగా హంతకుడు(మోహన్),గురువారం ఉదయం సుమారు 9:30 సమయంలో పోలీసులను చూసి ఆటోలో పారిపోతుండగా కేశంపేట రోడ్డు,యాదాద్రి హోటల్ సమీపంలో పోలీసులు నిందితున్ని పట్టుకుని విచారించగా,హంతకుడు(మోహన్)కొడుకు,హతుడు(మోగావత్ బాలు)తండ్రి పొలం అమ్మడానికి అడ్డు పడుతున్నాడని తెలుసుకుని ఎలాగైనా చంపాలని అనుకుని,గత ఆదివారం రాత్రి తండ్రిని,తనయుడు ఆటోలో షాద్‌నగర్‌లో తీసుకెళ్లి బాగా మద్యం తాగించి,అనంతరం నేరళ్ల చెరువు గ్రామ శివారులోని చెరువు గుంతలో తోసివేసి తానే హత్యకు పాల్పడినట్లు తనయుడు తెలిపాడని పోలీసులు వెల్లడించారు.

అభినందించిన డీసీపీ శ్రీమతి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ.

ఈ కేసు విచారణ షాద్‌నగర్ డీసీపీ శ్రీమతి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్ లక్ష్మీనారా యణ,సి.విజయ్ కుమార్ ల పర్యవేక్షణలో జరిగిందన్నారు.విచారణాధికారి ఎస్. వెంకటేశ్వర్లు,శ్రీమతి సుశీల,హెడ్ కానిస్టేబుళ్లు/సీసీలు బాల్‌రాజు,మోహన్, రాజేష్, జోత్స్న, నరేందర్ ల కీలక పాత్ర పోషించారన్నారు.వారికి పై అధికారుల ద్వారా రివార్డులు అందజేయనున్నారు.ఈ సందర్భంగా డీసీపీ శ్రీమతి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ అభినందించారు.

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు.

ఒక ఆటో రిజిస్ట్రేషన్ నం.టిఎస్.06 ఖఱ 911,వన్‌ప్లస్ మొబైల్ ఫోన్,....కాగా,పోలీసులు నిందితుడిని కోర్టులో హాజరుపరచామన్నారు.

# 4 లేబర్ కోడ్ ల రద్దే కార్మికుల ప్రధాన లక్ష్యం

**- టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**

**నీలగిరి వార్త హుజూర్ నగర్**




భారతదేశంలో 30 కోట్లకు పైగా శ్రామికులు పాల్గొంటున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వేతనాల కోసమే కాకుండా దేశాన్ని రక్షించేందుకు జరుగుతున్న పోరాటమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పరిశ్రమ ప్రాంతంలో నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో గురువారం ఉపాధి హామీ పథకం కార్మికులు,రైస్ మిల్ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోషపతి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని రోషపతి కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.లేబర్ కోడ్ లపై ఆందోళన అనేక దశాబ్దాల పోరాటంతో సాధించిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్చిదిద్దారని ఆరోపించారు. గతంలో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నం జరుగుతోందని,కార్మికులకు దక్కాల్సిన హక్కులు హరించ బడుతున్నా యని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శిం చారు. కార్మికులు విస్తృత స్థాయిలో పాల్గొనడం దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు,స్కీమ్ వర్కర్లు,మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,పరిశ్రమ ప్రాంతాల కార్మికులు, సిమెంట్ పరిశ్రమ, బ్యాంకు ఉద్యోగులు తదితర అనేక రంగాల వారు ఈ సమ్మెలో పాల్గొంటున్నా రని రోషపతి గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో టి ఎన్ టి యు సి నాయకులు విండిపోయిన వెంకన్న యాదవ్,చిత్తూరు నాగమ్మ,స్వరూప, మంగమ్మ, నాగేంద్రమ్మ, లక్ష్మి,రాము, నాగరాజు, రజిత,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి దేవరకొండ నుండి ప్రత్యేక బస్సులు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవరకొండ నుంచి ఈనెల 14,15 మరియు 16 తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపిస్తున్నట్లు చెప్పారు. ఎక్స్ప్రెస్ బస్సు ఛార్జీలు పెద్దలకు రూ.440, పిల్లలకు రూ.250, డీలక్స్ బస్సులకు రూ.500, పిల్లలకు రూ.280 ఛార్జీలు వర్తిస్తాయని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం పాతాళ గంగ వరకు వర్తిస్తుందన్నారు. దేవరకొండ ప్రాంత భక్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎల్ఐసి ఆఫ్ ఇండియా పిలుపు మేరకు ఐ సి ఈ ఈ యు ఆధ్వర్యంలో ధర్నా

**దేవరకొండ నీలగిరి వార్త**

మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా ఎల్ఐసి కార్యాలయం ముందు వేలాదిగా ఉద్యోగులు ధర్నాలు చేపడుతున్నట్లు ఐ సి ఈ ఈ యు నాయకులు తెలిపారు.ఎల్ఐసి ఆఫ్ ఇండియా పిలుపు మేరకు దేవరకొండ ఎల్ఐసి కార్యాలయం ముందు ఐసిఈఈయు ఆధ్వర్యంలో దేవరకొండ ఎల్ఐసి కార్యాలయం ఎదుట విధులు బహిష్కరించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జే .ఆంజనేయులు సెక్రెటరీ ఆర్ .బి నరేందర్ ట్రెజరర్ సిహెచ్ . పరమేష్ లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దుకై , హైర్ ఫైర్ విధానం, ఉద్యోగ ఉపాధి భద్రతకై 8 గంటల పని దినం అమలు కై ,విద్యుత్ సవరణ బిల్లు 2025 రద్దుకై ,ప్రభుత్వ రంగ పరిశ్రమ పరిరక్షణకై కనీస వేతనాల పెంపుకై మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా తమ ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏవోఐ నాయకులు లియాఫీ పాల్గొని సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎం యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జే ఆంజనేయులు సెక్రెటరీ ఆర్బీ నరేందర్ ట్రెజరర్ సిహెచ్ పరమేష్ ఈసీ మెంబర్స్ డి .శ్రీనివాస్ పి . సహదేవులు, డి . విజయ్ కుమార్ , బి .శ్రీనివాస్ పి .సంధ్య, ఎస్ బి ఎం ఎస్ రాము చౌహన్, ఏఓఐ ప్రెసిడెంట్ రామన్, సెక్రటరీ వెంకట్ నారాయణ , పర్వత రెడ్డి , లియాఫీ నాయకులు లక్ష్మయ్య, రాములు ,దేవ్ సింగ్, తౌరియా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# టి ఆర్ పి నాయకుల పై దాడులు చేయడం అమానుషం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

13వ వార్డులో మున్సిపల్ ఎన్నికల సమయంలో జరిగిన ఘటనపై టీఆర్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలింగ్ సమయంలో కారు ఎక్కేందుకు వెళ్తున్న సమయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ కుమారుడిపై దాడి జరగడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అధికారులు చట్టానికి లోబడి, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించరాదని హితవు పలికారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ని బెదిరించాలనే ఉద్దేశంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేస్తుందని, మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీ ఉన్నప్పటికీ టీఆర్పీకి ప్రజాభిమానం పెరుగుతోందని తెలిపారు. 56 వార్డుల్లో పార్టీ ఘన విజయం సాధించబోతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.వట్టె జానయ్య యాదవ్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక శక్తి. దాడులు చేసి టీఆర్పీని వెనక్కి నెట్టవచ్చని ఎవరు భావించినా అది తప్పని మామిడి అంజయ్య అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల కోసం స్థాపించబడిన పార్టీ అని గుర్తుచేశారు.టీఆర్పీ నాయకులు, కార్యకర్తలపై బెదిరింపులు కొనసాగితే సహించబోమని హెచ్చరిం చారు. అన్యాయం జరిగితే చట్టపరంగా పోరాటం చేస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు కొన్నెమంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, పెన్పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి మనోహర్, రంగన్న,వర్మ, గోపి,రంప శ్రీదేవి,తండు నాగలక్ష్మి , వాల్మీకి దీపమాల, కంటేకర్ రఘు మోహన్ , నెలచర్ల మధు ప్రజాపతి, బోడపట్ల మధు, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి పండగ సందర్భంగా బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రారంభం

**- కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఉప్పుల జానకి రెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12**

మునగాల; మండలకేంద్రంలోని మహాశివరాత్రి పండుగ సందర్భంగా బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో తెలంగాణరాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి కలిసి ప్రారంభించారు, ఈ క్రీడలు 12వ తారీకు నుండి, 14వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని, క్రీడల్లో గెలుపొందిన వారికి ఆరు బహుమతులు అందజేయడంతో పాటు, ఫీల్డ్ కూడా ఇవ్వడం జరుగుతుందని క్రీడ నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, శివాలయం చైర్మన్ వాసా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్ బీ.సీ.సంఘంనాయకులు చింతకాయల నాగరాజు, గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, సొసైటీ మాజీ చైర్మన్ చందా చంద్రయ్య, జానీ, బ్రదర్స్ యూత్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ మృతదేహానికి రీ పోస్టు మార్టం చేయడానికి పోలీసులు ఎందుకు జంకుతున్నారు ?

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12**

మునగాల:వివరణ :- పోలీసుల చిత్రహింసలు వల్ల ప్రాణాలు కోల్పోయిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతదేహానికి రీ పోస్టు మార్టం చేయడానికి పోలీసుశాఖ ఎందుకు జంకుతుందని , రీ పోస్టు మార్టం చేయాలని మేము లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినా, అలాగే మరోవైపు జాతీయ ఎస్సీ కమిషన్ కూడా డీజీపీ , చీఫ్ సెక్రటరీ కి రీ పోస్టు మార్టం చేయాలని ఆదేశించినా, ఆ ఆదేశాలు ఎందుకు అమలు చేయడం లేదని ఎమ్మార్పీఎస్ కోదాడ రూరల్ మండల్ గణపవరం గ్రామంలో కర్ల రాజేష్ మాదిగ, సంతాప సభ పిడమర్తి వెంకటరావు మాదిగ, ఎమ్మార్పీఎస్, మండలఅధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షుడు 'పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ " కర్ల రాజేష్ మృతికి పోలీసులే కారణమని దాదాపు తొంభై రోజులుగా మేము మాట్లాడుతున్నా దీనిపై పోలీసు శాఖ నుండి నేటికీ జవాబు గానీ,వివరణ గానీ , ఖండన గానీ లేవని అన్నారు.మా వాదన తప్పైతే మాపై పోలీసులు కేసులు పెట్టవచ్చు,చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు కదా ఎందుకు మౌనంగా ఉంటున్నారు అని అన్నారు.

**దీనిని బట్టి పోలీసుల మౌనమే వారి నేరాన్ని స్పష్టంగా బయటపెడుతుందని అన్నారు.**

రాజేష్ మరణానికి ప్రధాన కారకులు పోలీసులే అని రుజువు చేయడానికి అన్ని ఆధారాలు ఉన్నాయని అన్నారు.అందుకే రీ పోస్టు మార్టం చేయడానికి ముందుకు రావడం లేదని అన్నారు.పోలీసులు నిజాయితీపరులైతే రీ పోస్టుమార్టం చేయడానికి భయమెందుకు ? అని అన్నారు.రీ పోస్టు మార్టం చేస్తే అసలు కారణాలు బయటకు వస్తాయని భయపడుతున్నారని అన్నారు.కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోలేదని గుండె పోటుతో చనిపోయాడని నమ్మించడానికి పోస్టుమార్టం రిపోర్టు తయారు చేయించుకోవడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు.అందుకే సూర్యాపేట ఎస్పీ రీ పోస్టు మార్టంకు అడ్డుపడుతున్నారని అన్నారు.ఎస్పీని అడ్డుపెట్టుకొని రీ పోస్టుమార్టం జరగకుండా నేరస్థులను కాపాడడానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు చూస్తున్నారని అన్నారు. ఈవిషయమై జాతీయ ఎస్సీ కమిషన్ డీజీపీకి, చీఫ్ సెక్రటరీ కి నోటీసులు పంపి రీ పోస్టు మార్టం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తే , 50 రోజులు దాటినా ఆ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదు అని ప్రశ్నించారు.జాతీయ ఎస్సీ కమిషన్ నిబంధనలను పోలీసు శాఖ తుంగలోకి తొక్కింది అని అన్నారు..కొంతమంది పోలీసు అధికారుల వల్ల పోలీసు శాఖ ప్రతిష్ట దిగజారుతుందని అన్నారు.తక్షణమే సూర్యాపేట ఎస్పీని బదిలీ చేయాలని ,ఆయన అక్కడ ఉంటే కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తారని అన్నారు.రాజేష్ లాకప్ డెత్ లో చట్టవిరుద్ధమైన కస్టడీ, చట్టవిరుద్ధమైన చిత్రహింసలు ఇప్పటికే రుజువైనయని, ఇక రీ పోస్టు మార్టం ద్వారా ఇంకా అనేక ఆధారాలు బయటకు వస్తాయని,దోషులకు చట్టపరమైన శిక్షలు పడేంతవరకు ఈవిషయాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.ఇకపోతే గతంలో మరియమ్మ లాకప్ డెత్ ఘటనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల మీద చేయి వేస్తే ఊరుకోమని పోలీసులను హెచ్చరించి వెంటనే ఎస్ఐ కానిస్టేబుల్స్ ని డిస్మిస్ చేశారని, అలాగే 35 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం,ఇల్లు ఇచ్చి పది రోజుల్లోనే సమస్య పరిష్కారం చేశాడని అన్నారు.కానీ కర్ల రాజేష్ లాకప్ డెత్ జరిగి నేటికి మూడు నెలలు కావస్తున్నా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ కనీసం నోరు కూడా మెదపలేదని విమర్శించారు. హోం శాఖ తన పరిధిలో ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం దారుణం అని అన్నారు.లాకప్ డెత్ ఘటన పై స్పందించే విషయంలో కేసీఆర్ కు రేవంత్ రెడ్డికి మధ్య ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉందని అన్నారు.అలాగే గత డీజీపీ మహేందర్ రెడ్డి మరియమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తామని ప్రకటన చేశాడు.కానీ నేటి డీజీపీ శివదర్ రెడ్డి, కనీసం కర్ల రాజేష్ కుటుంబం వైపు కన్నెత్తి చూడలేదు,పైగా కనీసం జరిగిన తప్పును సరిదిద్దడానికి ప్రయత్నం కూడాచేయలేదు అని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల పోలీసుశాఖ గౌరవం దెబ్బతింటుందని అన్నారు,కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద ప్రతిపక్ష పార్టీలు సరైన పాత్ర పోషించలేదని అన్నారు.నేటి ప్రతిపక్షాల పాత్ర ప్రజల పక్షాన లేదని అన్నారు. మరియమ్మ లాకప్ డెత్ ఘటన మీద స్పందించినట్లుగా నేడు రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద స్పందించ లేదని అన్నారు, త్వరలోనే హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఫిబ్రవరి 28 న చల



# కత్రం భాస్కర్ రెడ్డి మృతి బాధాకరం

**- ఆదర్శప్రాయుడు కత్రం భాస్కర్ రెడ్డి.....**

**- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు.....**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 12**

మునగాల:కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు కత్రం భాస్కర్ రెడ్డి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన సంతాప సభలో క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు, క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్లబ్ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వేనేపల్లి సత్యనారాయణ, ఓరుగంటి రవి, కారుమంచి సత్యనారాయణ, గుండాపునేని వేణుగోపాలరావు, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు,మాదాల వెంకటేశ్వరరావు,చింతలపాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# పాడి రైతులు ఆర్థికస్వావలంభన సాధించాలి

**- మండల పశువైద్యాధికారి డాక్టర్. భువనేష్ కుమార్.**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో పాడి రైతులు ఆర్థిక స్వావలంభన సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ భువనేష్ కుమార్ సూచించారు. మండలం లోని మోటాపురం లో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ను నిర్వహించారు. ఈ శిబిరం ను సర్పంచ్ ఏలూరి రామారావు ప్రారంభించారు. పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. పలు పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద కపట వైద్య సేవలు పాల దిగుబడితో రైతులు అందిస్తున్నట్లు తెలిపారు... పాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద దివాన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా పాల దిగుబడితో రైతులు ఆర్థికంగా నిలబడాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు సంతత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మురళీ, గోపాలమిత్రలు బి. నరేష్, నాగరాజు, తాజాపాషా, పాండురంగయ్య, రవి, రైతులు చావా జగన్, ఏలూరి మురళీ, భాగం నరసింహారావు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో ఈజేహెచ్ ఎస్ సేవలు అపోలో ఆస్పత్రితో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం

నీలగిరి వార్త ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని (ఈజేహెచ్ఎస్) అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లో సోమవారం తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (కోఆర్డినేషన్) గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహబూబ్ పాషా. ఇతర అధికారులు.ఢిల్లీ లోని ఇంద్రప్రస్థ అపోలో ఆస్పత్రి యాజమాన్యంతో కీలక సమావేశం జరి గింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్కేర్ ట్రస్ట్ కింద ఎంపానెల్మెంట్ (నమోదు) ప్రక్రి యపై ఈ సమావేశంలో చర్చించారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత చికిత్స సౌకర్యాలు అందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ వెబ్సైట్ ఇంటిగ్రేషన్, టెక్నికల్ ఫార్మాలిటీలు జరుగుతున్నాయని, 10 రోజుల్లో జర్నలి స్థులు, ఇతర లబ్దిదారులు ఈ ఆసుపత్రుల్లో చికిత్స పొందవచ్చని తెలిపారు.



# శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో

**- మహాశివరాత్రి మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం మహాశివరాత్రి మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ జరుగింది పూర్వఆలయ అభివృద్ధి కమిటి గౌరవ అధ్యక్షులు గుండేటి నరేంద్ర కుమార్ 20 డివిజన్ కార్పొరేటర్ బయ్యాస్వామి మాజి కార్పొరేటర్ కౌన్సిలర్ దూపం సంత్,డావ గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం,బండారి భాస్కర్,ముచ్చర్ల ప్రభాకర్, తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, వలుదాసు గోపి, చిరంజీవి,పున్నం పాల్గొని కర వత్రం ఆవిష్కరించారు.





# నేలకొండపల్లి పిఎస్ఆర్ సెంటర్లో సమ్మె చేస్తున్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

**- నేలకొండపల్లిలో సార్వత్రిక సమ్మె సక్సెస్ కార్మిక, కర్షక వ్యవసాయ కూలీలు కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా ఉద్యమించాలి**

**- కె.వి రామిరెడ్డి పిలుపు**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ(ఎం) సీఐటీయూ, ఏఐటియుసి, టియుసిఐ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నేలకొండపల్లిలో నిర్వహించిన నిరసన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రధాన సెంటర్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్స్, పెన్షనర్స్ బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భారీ ప్రదర్శనతో కదం తొక్కారు. ఈ సందర్భంగా పగిడి కత్తుల రామదాసు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సిఐటియు టియుసిఐ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రామదాసు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వారి బతుకుకు భద్రత లేకుండా చేసిందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కుని, కనీస వేతన హక్కుని, కనీస వేతన చట్టాలకు తూట్లు పొడిచేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని మండి పడ్డారు. రైతులకు వ్యతిరేకంగా విద్యుత్ సరళీకరణ చట్టం, విత్తనచట్టంతో రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేలా కుట్ర చేశారన్నారు. వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టేలా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. కూలీల ఉపాధిని, కార్మికుల హక్కులను, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసి కార్పొరేట్ కంపెనీల వైపు వ్యవసాయాన్ని మళ్ళించడం ద్వారా పెట్టుబడి దారులకు అనుకూలమైన నిర్ణయాలు చేశారన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కార్మిక కర్షకులు, వ్యవసాయ కూలీలు సమైక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్, గార్లపాటి జ్యోతి, మారిశెట్టి వెంకటేశ్వర్లు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, పెదపాక మల్లేశ్వరరావు, వీరబాబు, చిర్రా బిక్షం, ఆనంద్, కాశబోయిన అయోధ్య, కె.వి చారి, కాల్వ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉంది

**- ఎరువుల సమస్య ను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి.....**

**- టీజేఎస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్, యం.కోదండరామ్**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరితోనో రాలేదని... అమరువీరుల త్యాగాల వలన సాదించుకున్నామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రో.యం.కోదండరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురు వారం పాలేరు డివిజన్ స్థాయి సదస్సు జిల్లా నాయకులు మాదాను శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది అమరులైయ్యారని. అయన తెలిపారు. ఏ ఒక్కరి వలన తెలంగాణ వచ్చిందంటే అది పోరపాటని అన్నారు. అటువంటి ఉద్యమకారులు గుర్తింపు ఇవ్వాలనీ కోరాడు. ప్రభుత్వం ఉద్యమకారుల పై దృష్టి సారించినట్లు తెలిపాడు. ఉద్యమకారులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉందని అన్నారు. భక్తరామదాసు రాముడి కోసం ఆనాడు తెగించాడని అన్నారు. రామదాసు వారసత్వంతో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు పోరాడినట్లు తెలిపారు. రామదాసు సాంప్రదాయం తోనే తెలంగాణ ప్రజలు నిలదీస్ స్వరాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు. అమరువీరులంతా చనిపోయే ముందు కుటుంబాలను గుర్తు చేసుకోలేదని అన్నారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, పల్లె వినయ్కుమార్, కె.రవి, మాదాసు శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, రవీందర్ నాయక్. సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో మార్చి 1న అటల్ శతజయంతి ఉత్సవాలు

**- ముఖ్యఅతిథిగా వెంకయ్య నాయుడు**

**- వాజ్పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

ఫిబ్రవరి 12 :

మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు మార్చి 1న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అటల్ బిహారి వాజ్ పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మాజి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఖమ్మం వస్తున్నారని, వారితోపాటు ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, అఖిలభారత సామాజిక సమరసత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మం ఎస్సార్ గార్డెన్ లో జరిగే అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో 'అటల్ జీకి అక్షర నీరాజనం కవితా సంకలనం' పుస్తక ఆవిష్కరణ ఉంటుందన్నారు. భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన మహా నాయకుడు వాజ్ పేయి అని, వారు చూపిన మార్గాన్ని భావితరాలకు చేరేవిధంగా శతజయంతి వేడుకలను ఖమ్మంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శులు యలమందల మధు, బోళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# వడుప్సా(ట్రస్మా) వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో

**- ఎస్.ఎస్.సి ఒరియెంటేషన్ ప్రోగ్రామ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా రంగంపేట్ ప్రాంతం లోని భద్రకాళి దేవాలయం సమీపంలో గల కీర్తి గార్డెన్స్ నందు పదవ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వడుప్సా డివిజన్ అధ్యక్షులు బొల్లం కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులలో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టేందుకు మరియు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియడానికి ఇలాంటి కార్యక్రమాలు చక్కగా ఉపయోగ పడుతాయాని ఈరోజు వడుప్సా (ట్రస్మా ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ చాలా అభినందనీయం అని ఇందులో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఇది ఎంతో అవసరమని తెలిపారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేసారు.అతిధులుగా డి.ఎస్.ఓ సుజన్ తేజ, డీసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి మరియు ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్. రమేష్ రావు మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని ఎన్.సి.ఈ.ఆర్.టి ట్రైనర్స్ చెప్పిన ప్రతి విషయాన్నీ అర్థం చేసుకుని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అడ్వైజర్ భూపాల్ రావు,జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి,కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు,కోశాధికారి డి. రామ్మూర్తి,,డివిజన్ కార్యదర్శి.జన్ను. విలియమ్స్,కోశాధికారి.బి.సుధీర్,చీఫ్ అడ్వైజర్ ఎస్.సుధాకర్, అడ్వైజర్ విద్యా సాగర్,అకాడమిక్ కన్వీనర్ అశోక్, ఉపాధ్యక్షులు రాజు,జాయింట్ సెక్రటరీ ఎం.డి.నసీర్,లీగల్ అడ్వైజర్ ఎం.డి ఉస్మాన్, ప్రొఫెషనల్ కన్వీనర్ మాధవి, స్పోర్ట్స్ కన్వీనర్ ఎం.డి ఖలీల్, మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి,ఈసి మెంబర్స్ సామల శశిధర్ రెడ్డి,ఎం.డి ఇనాయత్, బి.అవినాష్ ఎస్.మురళి,ఎం.డి. గౌస్, రాజేందర్,సమీర్ వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 1200 మంది పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం మానవ హక్కులను కాపాడాలి

## - ఆచార్య శ్రీనివాస్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజాస్వామ్య వ్యవస్థ మానవ హక్కులను కాపాడుతూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాల్సిన బాధ్యత కలిగి ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన శాస్త్రం పూర్వ ఆచార్యులు, కేయూ మాజీ రిజిస్ట్రార్, ఆర్ట్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య జి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే అంతిమ నిర్ణేతలుగా నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు.ఆర్ట్స్ కళాశాలలో గురువారం వల్లంపట్ల సప్తతి నవ సమాజ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రెంచ్ విప్లవం నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలతో జరిగిన ప్రజా ఉద్యమమని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షల నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భవించిందని, ప్రజల హక్కులను కాలరాయకుండా అంకితభావంతో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపచయ్య నవీన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా స్వామ్యం సంపూర్ణంగా అమలవడం లేదని, ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇంకా దూరంగానే ఉందని వ్యాఖ్యానించారు.వల్లంపట్ల మాట్లాడుతూ ప్రజలు ప్రజాస్వామిక వ్యవస్థను



గౌరవిస్తున్నంతకాలం పాలకులు నిర్భయంగా పాలన సాగించగలరని, ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు మాత్రమే వ్యవస్థ పట్ల వ్యతిరేక భావన ఉద్భవిస్తుందని తెలిపారు. నేటి విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థపై లోతైన అధ్యయనం చేయాలనిఆయన సూచించారు. కార్యక్రమంలో ఆచార్య కృష్ణమాచారి, ఆచార్య కిష్టయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ మానవ సమాజం ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసంతో ఉందని, ప్రజల నమ్మకాన్ని ప్రభుత్వాలు గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సాహిత్యవేత్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న నలుగురు మైనర్లతో సహా ఏడుగురు అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం, సిసిఎస్ పోలీసులు సంయుక్తం గా కలిసి గురువారం అరెస్టు చేసారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ, తండ్రి పేరు రవి, వయస్సు 21,హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రిపేరు లింగయ్య, వయస్సు 27, జైదా రామకృష్ణ, తండ్రి పేరు రాజయ్య, వయస్సు 32,జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో నిందితులందరు ఓ ముఠా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదారబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా,సంగెం,హసన్‌పర్తి, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున, హైదరాబాద్ మడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేసారు.ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక



ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల అదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు, దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించిన పోలీసులు, ఈ రోజు ఉదయం గవిచర్ల గ్రామ గుండు సమ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుందగా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

- మార్చి రెండో వారానికల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం
- సిద్ధమైన 16 ఆపరేషన్ థియేటర్లు
- రెడీగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ మిషన్లు- గుండె ఆపరేషన్ల కోసం క్యాథల్యాబ్- అవయవమార్పిడి కోసం ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్
- ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ

హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరి వార్త

పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ-హెచ్ఎంఐఎస్ (।-ఊఓఎ÷ూ) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

## పారామెడికల్ కాలేజీ విద్యార్థుల ఫీజు మదింపు

హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరి వార్త

రాష్ట్రంలోని పారా మెడికల్ కళాశాలల్లో చదివే దాదాపు 30 వేల మంది విద్యార్థుల ఫీజు స్ట్రక్చర్ వివరాలను ఈ-పాస్ లో వెంటనే అప్లోడ్ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమా శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని పారా మెడికల కళాశాలల్లో చదువుతున్న ఎస్.సి. ఎస్.టి, బీ.సి లకు చెందిన విద్యార్థులకు సంబందించిన ఫీజు స్ట్రక్చర్ ను 2024 -25 నుండి ఈ-పాస్ లో పెట్టనందున దాదాపు 30 వేల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోల్పోయే ప్రమాదం ఉందని పారా మెడికల అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, రావు, కార్యదర్శి మోహన్ రెడ్డి లు నేడు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన మంత్రి ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ఉత్సవాలు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12, నిలగిరి వార్త

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వార్షిక ఉత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి,ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ శ్రీమతి గుజ్జా పూర్ణ మరియు దేవాలయ కమిటీ సభ్యులు కలిసి మర్రిగూడెం సర్పంచ్ శ్రీమతి కొండ్రు సృజన, ఉప సర్పంచ్ శ్రీ గాలం కాటంరాజు లను ఉత్సవాలకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరరావు ,చెవుల ముత్యం, కొండ్రు రత్నం బాబు,బట్టు అప్పారావు, గాలం నాగేశ్వరావు, పొట్ట శ్రీనివాస్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని దేవాలయ కమిటీ తరఫున ఇదే మా ఆహ్వానమని అన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 12 నీలగిరి వార్త

మంత్రాలయం:వైఎస్సార్సీపీ అధినేత వైయస్. జగన్ మోహన్ రెడ్డి ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కలిశారు.అనంతరం మంత్రాలయం నియోజకవర్గం లోని సమస్యలను ఆయనకు వివరించారు.అదే విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ఆర్సిపి పార్టీని నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు పెద్ద పీట వేసే విధంగా చూడాలని జగన్ మోహన్ రెడ్డి నీ ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కోరారు.



## గర్భిణీ మహిళ రక్షణకు చర్యలు

### మానవ హక్కుల కమిషన్ ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి12 నీలగిరి వార్త

లంగాణ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన గురువారం మహేష్ ఫిర్యాదును పరిశీలించింది. యాదగిరిగుట్ట ఆలయంలో భాగ్యతో లవ్ మ్యారేజ్ చేసుకున్న అనంతరం, ఆ వివాహానికి వ్యతిరేకంగా ఉన్న ఆమె తండ్రి మరియు బావ కలిసి కల్వకుర్తి సమీపంలోని ఆసుపత్రిలో ఆమె నాలుగు నెలల గర్భాన్ని బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నించారని, ఈ తీవ్ర ఒత్తిడి కారణంగా ఒక దశలో ఆమె ఆత్మహత్యకు కూడా ప్రయత్నించిందని, అలాగే పోలీసుల వైపు నుంచి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ద్వారా నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్న ఆరోపణలను కమిషన్ తీవ్రంగా పరిగణించింది. మహిళ స్వేచ్ఛా మరియు స్వచ్ఛంద సమ్మతి లేకుండా గర్భస్రావం చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్న హక్కుల కమిషన్. కల్వకుర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మరియు వంగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను తక్షణమే ఫిర్యాదుపై స్పందించి చట్టప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో వ్యవహారాన్ని పర్యవేక్షించాలని ఆదేశిస్తూ, ఈ విషయంపై 26.02.2026 నాటికి సమగ్ర నివేదిక సమర్పించాలని మరియు అత్యవసరంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు తెలియజేయాలని ఆదేశించింది. ఇదిలావుంటే తెలుగు దినపత్రికలో 'అల్లరి చేస్తున్నాడని కన్నుపోయేలా దాడి? బాలుడిపై అంగన్వాడీ టీచర్ దాష్టీకం' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా నివేదికను సుమోటోగా కేసు నమోదుచేశారు. ఈ అంశం పై వివరణాత్మక నివేదికను సమర్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వారిని ఆదేశించారు.

## పోలీసులపై దురుసు ప్రవర్తన

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై కేసు నమోదు

సంగారెడ్డి,ఫిబ్రవరి12 నీలగిరి వార్త

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. బుధవారం సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## కోటగిరి మండలం మాజీ జడ్పిటిసి పుష్పల శంకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పనిమర్శించారు

**కోటగిరి, ఫిబ్రవరి 12, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ హెగ్డోల్లీ గ్రామం పుప్పాల శంకర్ గారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పుప్పలశంకర్ ఈ నెల 8వ తేదీన టూవీలర్ తో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు, ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ గారి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రిలో వైద్యులతో వాకబు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు పోతంగల్ మండల నాయకులు తదితరులు శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.



## ముస్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

- ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 దీచీూా (144 సెక్షన్ అమలు),విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధశీ
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ముస్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సిరిసిల్ల, వేములవాడలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ కేంద్రాల వద్ద 250 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ముస్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత నిర్వహిస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 దీచీూా (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం, డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టపాకాయలు కాల్చడం, భారీగా గుంపులు, గుంపులుగా గుమి కూడటం, ఫంక్షన్ హాల్స్‌లో సమావేశాలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలు ఉన్నాయి అని తెలిపారు.

## కామారెడ్డిలో దొంగల బీభత్సం

- తాళం వేసిన ఇంట్లో భారీగా బంగారం చోరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాత్రి, పగలు తేడా లేకుండా దొంగలు రెచ్చిపోతున్నారు. శివారు కాలనీల్లో రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా తాళం వేసిన ఇంట్లో చొరబడి 16 తులాల బంగారం, 3 తులాల వెండి, రూ.3 వేల నగదు ఎత్తుకెళ్లిన ఘటన కామారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీ లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.బాధితుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలం భవానిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న శ్రీ రేఖ బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి దేవునిపల్లి గ్రామంలో ఉంటున్న తల్లి వద్దకు వెళ్లింది. తిరిగి గురువారం ఉదయం 6 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడంతో ఆందోళనకు గురైంది. ఇంటి లోపలికి వెళ్లి చూడగా దుస్తులు, వస్తువులు చిందరవందరగా పడి ఉండటం, బీరువా తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్టు భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ పోలీసులు, సీసీఎస్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## 15న సంత్ సేవాలాల్ జయంతి

### బంజారా భవన్‌లో కార్యక్రమాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి12 నిలగిరి వార్త**

ఈ నెల 15 వ తేదీ ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్లో ఉన్న బంజారాహిల్స్ లోని సేవాలాల్ బంజారా భవన్లో లంబాడీ గిరిజనుల సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఘనంగాజరుగనుంది. ఈ జయంతి ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రానికి చెందిన అందరు గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని గిరిజన సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీ గిరిజన సాంప్రదాయ పద్ధతి ప్రకారం సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ 2024 నాటి సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని గౌ. ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు అప్పటి వరకు వేడుకలకు ఖర్చు పెడుతున్న రూ. కోటిని రూ. రెండు కోట్లుగా రెట్టింపు చేయడమే కాకుండా బంజారా ఉద్యోగులకు ఉత్సవాలు జరుపుకోవడానికి వీలుగా ఫిబ్రవరి 15 నాడు స్పెషల్ లీవ్ శాంక్షన్ చేశారని గుర్తు చేశారు. ఈ నెల 15 నుంచి 21 వరకు అన్ని జిల్లాలలోని అన్ని ఎమ్మెల్యే నియోజకవర్గాలలో జరుగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకై రాష్ట్ర ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**కోటగిరి, ఫిబ్రవరి 12, నీలగిరి వార్త ప్రతినిధి.**



దేశవ్యాప్త సమ్మె జయపదం అయింది కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని డిమాండ్ చేయడం జరిగింది అందులో భాగంగా నిజాంబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీసు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి మరియు ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు ఏఐటీయూసీ సిఐటియు. జిల్లా నాయకులు విట్టల్ గౌడ్.. ఏ శాల గంగాధర్. వారిద్దరూ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం.. కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరికీ వ్యతిరేకమైన విధానాలు పార్లమెంటులో చట్టాలు తెచ్చి పెట్టుబడుదారులకు అనుకూలమైన విధానాలు చట్టాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానం ప్రభుత్వముగా వ్యవహరిస్తున్నది ప్రజల నుంచి దోచుకుని పెట్టుబడుదారులకు కట్టబెడుతూ సొమ్మును వారి నుండి బిజెపి పార్టీకి పండ్లు తీసుకొని ఎన్నికలలో ప్రజలకు నోట్లు పంచుతూ అధికారంలోకి వచ్చి ఎల్లకాలం తమ అధికారంలో ఉంటామని భ్రమలతో ప్రజలకు కార్మికులకు రైతులకు ఏమి చెల్లది అని ఆలోచన విధానాలతో ప్రజలకు భ్రమలు కల్పిస్తూ పరిపాలన కొనసాగుతుంది సరైన పద్ధతి కాదని వారన్నారు కార్మికులకు మరణ శాసనంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు 2025 చట్టాన్ని రద్దు చేయాలి వి వి జి రామ్ జి ఉపాదాయాన్ని చట్టం సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడుల అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేసినారు వీరితో పాటు వికలాంగులకు రాష్ట్ర 4000 నుండి 6000కు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నెలకు ప్రస్తుత 300 పెన్షన్ ఇస్తుంది దాని నుండి పదివేల రూపాయలు పెన్షన్ చేయాలని కార్మికులకు నెలకు 26, వేతనాన్ని ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం పిఎఫ్ ఐఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి .. నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు గైని రాములు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం కోటిగిరి మండల అధ్యక్షులు పోశెట్టి. లక్ష్మి. పోచవ్వ రాజమణి. నారాయణ ఆనందు వారు సిఐటియు కార్మిక సంఘం నాయకులు.. ఏఐటియు. సి.. నాయకులు. నల్ల గంగాధర్. రాజు. రాములు. ప్రసాద్ , ఏషాల. గంగాధర్.. సిఐటియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ గడ్డపై హోరాహోరీ సమరం అధికారం ఎవరిదో ? బోధన్ ప్రజల ఎగ్జిట్ పోల్స్

**బోధన్, ఫిబ్రవరి 12, నీలగిరి వార్త ప్రతినిధి.**

- బోధన్ గడ్డపై అధికారం కోసం రక్తికట్టిన రాజకీయ సమరం మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ పరిస్థితి నెలకొనే వైనం?
- మ్యాజిక్ ఫిగర్ దాటేది ఎవరు? బోధన్‌లో ఉత్కంఠ తారాస్థాయికి కాంగ్రెస్‌కు మెజారిటీ కష్టమేనా? ఇతర కూటములే కీలకం అవుతాయా అనే చర్చ!
- ఎంఐఎం కింగ్‌మేకర్‌గా మారుతుందా? రాజకీయ వర్గాల్లో చర్చ బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి? బోధన్ ఫలితాలపై ఉత్కంఠ ఏర్పడింది.
- భాజపా ప్రభావం ఎంత మేరకు ఉండనుంది? వార్డువారీ పోటీలో టఫ్ ఫైట్ ఓటింగ్ పర్సంటేజ్ పెంచుకునే అవకాశం.
- 38 వార్డుల్లో హోరాహోరీ పోరు తేలేది ఫలితాల రోజే ఎక్స్-ఆఫీషియో, ఇతర సభ్యుల మద్దతు అవసరం అయినా? చైర్మన్ పీఠంపై ఎవరు ఉండబోతున్నారు.
- బోధన్ రాజకీయ సమీకరణాల మధ్య ఈరోజు ఎన్నికలు ముగియడంతో బ్యాలెట్ బాక్స్ లో నుండి ఫలితాలు బయట పడే వరకు, ప్రజల అభిప్రాయం ఏమిటి అనేది వేచి చూడాలి. నిజామాబాద్ జిల్లా బోధన్ మున్సిపల్ ఎన్నికలు ఈసారి తీవ్ర రాజకీయ ఉత్కంఠ నడుమ ముగిశాయి. మొత్తం 38 వార్డుల్లో జరిగిన ఈ పోరు నువ్వా-నేనా అన్నట్టుగా సాగి పట్టణ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేలా కనిపిస్తోంది. ప్రధాన పార్టీలన్నీ పూర్తి స్థాయిలో శక్తి సామర్థ్యాలు ప్రదర్శించడంతో బోధన్ రాజకీయ వాతావరణం గత కొన్ని వారాలుగా వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తూ, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ బలంగా రంగంలోకి దిగగా, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి ప్రచారాన్ని దూకుడుగా కొనసాగించి, ఎంఐఎం పార్టీ కూడా తమ కీలక నేతలతో ప్రచారం నిర్వహించి పట్టణంలో స్థానిక ప్రజలపై తమ పార్టీల ప్రభావం చూపే ప్రయత్నాలు చేశారు. ప్రచారం చివరి దశలో ప్రతి వార్డులో గట్టి పోటీ నెలకొంది. ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే అంశం స్థానికంగా ప్రధాన చర్చనీయాంశంగా మారింది. బోధన్ ప్రజల ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ 16 నుంచి 18 స్థానాలు గెలుచుకునే అవకాశాలు ఉన్నట్లు అంచనా. అయితే మెజారిటీకి అవసరమైన 19 కి పై స్థానాలు దాటడం కష్టమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఎంఐఎం 8 నుంచి 10 స్థానాలు, బీఆర్ఎస్ 8 నుంచి 10 స్థానాలు, భాజపా 4 నుంచి 6 స్థానాలు సాధించే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు సూచిస్తున్నాయి. మరియు ఇతరులు 1 నుంచి 2 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్పష్టమైన మెజారిటీ ఏ పార్టీకి రాకపోతే కూటముల రాజకీయాలు, లేదా స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కూడా కీలకమవుతాయని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోతే, ఎంఐఎం మద్దతుతో చైర్మన్ పదవిని కైవసం చేసుకునే వ్యూహం అమలు చేసే అవకాశం ఉందని సమాచారం. అదే సమయంలో హంగ్ ఏర్పడే విధంగా బీఆర్ఎస్ పార్టీ కూడా కీలక పాత్ర పోషించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ బోధన్ మున్సిపల్ కైవసం చేసుకోవాలంటే ఇతర సభ్యుల మద్దతు కూడా ఫలితాలను ప్రభావితం చేసే అంశంగా మారే అవకాశం ఉంది.బోధన్ గడ్డపై చివరికి ఏ పార్టీ జెండా ఎగురుతుందో ఫలితాల రోజే తేలనుంది. బోధన్ ప్రజల ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బోధన్ మున్సిపల్ పాలనలో కూటముల సమీకరణాలు, ఇతరులు ప్రధాన పాత్ర పోషించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు..ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డీవో వీణ,



తహసిల్దార్ జనార్ధన్, జూం మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పవర్ లిఫ్టింగ్ పోటీలు..!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12:**

స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం జిమ్ వేదికగా గురువారం జిల్లా స్థాయి సీఎం కప్ 2026 వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు.పవర్ లిఫ్టింగ్ విభాగంలో 20 మంది, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 25 మంది క్రీడాకారులు (మెన్ & విమెన్) వివిధ బాడీ వెయిట్ కేటగిరీలలో తమ ప్రతిభను చాటారు. ప్రతి కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులను ఈ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు గాండ్ల రాజు, శారద, పవర్ లిఫ్టింగ్ ప్రతినిధులు ఎడ్ల నాగరాజు, గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సహకారంతో విజేతలకు మెడల్స్ అందజేశారు.ఈ పోటీల్లో మారేడుగొండ గ్రామానికి చెందిన జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. దాసరి సాయితేజ, భోగం శ్రీవాత్సవ, సిరిశెట్టి హర్షవర్ధన్ ప్రథమ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.విద్యార్థుల విజయానికి సహకరించిన గ్రామ సర్పంచ్ దేవేంద్ర నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు ఎం. జానకి దేవి, పీఈటీ రెడపాక కృష్ణయ్యలను పలువురు అభినందించారు.



# ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే సామాజిక సేవలను చేస్తున్న ఐ పంగిడి ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులు కొవ్వూరు మండలం దేచర్ల గ్రామానికి చెందిన మట్ట సత్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు భార్య శ్రీలక్ష్మి కి ఐ పంగిడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు చౌటుపల్లి శివ 10 వేల రూపాయలు, ఐ పంగిడి ఉన్నత పాఠశాల లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు 30 వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలను గురువారం దేచర్ల గ్రామం లోని వారి ఇంటి వద్ద అందజేశారు. వీరి పిల్లలు ఐ పంగిడి ఉన్నత పాఠశాలలో మట్టా దైవ కృప తొమ్మిది, హేమశ్రీ ఏడవ తరగతి చదువుతున్నారు. చదువు లో చురుకుగా తెలివితేటలూ కల్గిన వీరికి కుటుంబ పోషకుడైన తండ్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవడంతో కుటుంబం పోషణ ఇబ్బందిగా ఉండటం ఈ విషయం తెలుసుకున్న చౌటుపల్లి శివ 10 వేల రూపాయలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు విరాళాలు గా 30 వేలు సేకరించారు. పేదరిక స్థితిలో ఉన్న ఈ కుటుంబానికి భరోసా కల్పిస్తూ విరాళాలను అందించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగని శ్రీరామా



రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి. పార్వతీ పరమేశ్వర శాస్త్రి, సుసన్నారాణి, పి.వి. రవికుమార్, వి. అచ్చయ్య తదితరులు కుటుంబాన్ని దర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. గతంలో ఇదే కుటుంబానికి కూటమి నాయకులు 35, వేల రూపాయలు విరాళం గా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ. పంగిడి విద్యాసంస్థల దాతృత్వం పట్ల గ్రామస్తులు పలువురు ప్రజలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వారిని అభినందించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి సిఐటియు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు :ఉద్యోగులు,కార్మికులకు వ్యతిరే కంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నుతక్షణం రద్దు చేయాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని మార్పులు చేయకుండా యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,విద్యుత్ సవరణ,విత్తనాల సవరణ బిల్లును తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొవ్వూరు బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన సభకు సిఐటియు కొవ్వూరు కమిటీ కన్వీనర్ బీరా రవి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి రోజుకు 12 గంటలు నిర్బంధంగా పని చేయించుకోవ డానికి వీలు కల్పించిందన్నారు శాశ్వత ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయకుండా చట్టబద్ధంగా తాత్కాలిక ఉద్యోగులను కార్మి కులు నియమించుకునేందుకు చట్టాలు మార్పులు చేస్తున్నారన్నారు ప్రభుత్వం చెప్తున్న విధంగా కార్మికులకు రక్షణగా కాకుండా కార్పొరేట్లకు బానిసలుగా కార్మి కుల్ని తయారు చేయడానికి ఈ చట్టాలు తీసుకువచ్చారన్నారు కార్మిక చట్టాల నుండి కార్మికులు బయటికి గెంటి వేయబడ్డారని ఉద్యోగ భద్రత కనీస వేతనం సంక్షేమం ఇఎస్ఐ,పిఎఫ్ గ్రాట్యుటి పెన్షన్ సౌకర్యాలు గ్యారంటీ లేని లేబర్ కోడ్స్ యావత్ కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందన్నారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాం పనులు, ఆదాయాలలేమితో ఆకలి చావులు లేకుండా ఉండడానికి; ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండడానికి వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ పేదలకు ఎంతగానో తోడ్పడుతున్నదిఇప్పుడు ఈ చట్టం పేరు మార్చి పనిదినాలకు గ్యారెంటీ లేకుండా, అసలు పని ఉంటుందో లేదో తెలియకుండా కేంద్ర ప్రభుత్వ వాటా గణనీయంగా తగ్గించి రాష్ట్రాలపై భారాలు మోపింది. దీంతోపాటు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోవడం, బయోమెట్రిక్ లాంటి పద్ధతులు అమలు చేసి మొత్తంగా గ్రామీణ పేదలను ఈ చట్టానికి దూరం చేస్తున్నది.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ల హస్తగతం చేసి- పేద, మధ్యతరగతి రైతులను వ్యవసాయం నుంచి వెళ్ళగొట్టే చర్యలు చేపట్టింది. అందులో భాగంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను యావత్తు రైతాంగం 13 నెలలు పోరాడి, 750 మంది ఆత్మతర్పణ చేసి చట్టాలను వెనక్కి



నెట్టగలిగారు. అయినా నేటికి అన్ని పంటలకు గిట్టుబాటు ధరను ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నది

నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేర ప్రజల ధనంతో నిర్మాణమైన ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన జాతీయ రహదారులు, విద్యుత్తు, గ్యాస్ లైన్లు, విమానాశ్రయాలు, పోర్టులు, స్టేడియంలు అన్నింటిని ప్రైవేట్ వారికి దీర్ఘకాలిక లీజుకు ఇస్తున్నది. పేరుకే అది లీజు. అచరణలో అది ప్రజల సొమ్మును ధారాదత్తం చేయడమే. ఆ విధంగా మొత్తం ప్రజా ఆస్తులను కొద్దిమంది భారీ పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నది

కేవలం కార్మికులు, ఉద్యోగులు రైతులుకు మాత్రమే పరిమితం కాదు. మొత్తం ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసం జరుగుతున్నదే ఈ సమ్మె అన్నారు.ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జిల్లా కార్యదర్శి పి గురునాథ్ రావు కార్మిక వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్స్ పై మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయ కులువి.శ్రీదేవి, బి.గౌతమి,డి.అమరావతి సి.హెచ్. భవాని,సి.హెచ్. బ్రహ్మమ్మ,బి. వసంత కనకదుర్గ ఆశా వర్కర్స్ యూని యన్ నాయకులు కే.నిర్మల జి.లావణ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మై గాపుల నాగేశ్వరరావు మద్దుకూరి దొరయ్య మాణిక్ రెడ్డి హరిబాబు వర్రె సోమేశ్వరరావు నందం కొండబాబు మున్సిపల్ వర్కర్స్ నాయకులు భూపతి రవీంద్రావు కళ్యాణ్ రాజేష్ పడ్డది శ్యామ్ కుమార్ మీసాల వరలక్ష్మి మీసాల జ్యోతి సంఘం రెడ్డి వెంకటరమణ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివా సరావు వి ఎన్ వి నారాయణ నాయ కత్వంలో కార్మికుల సంపూర్ణంగా పని బంద్ చేసి సమ్మె ర్యాలీలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్లను రద్దు చెయ్యాలి ఐఎఫ్టియు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి పౌరహకులనేత ప్రముఖ న్యాయ వాది నంబూరు శ్రీమన్నారాయణ బైక్ ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ద్రోహులు రాజ్యాన్ని పరిపాలిస్తున్నారని అందుకే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారన్నారు విమర్శించారు. రద్దు చేసిన కార్మిక చట్టాల వలన ప్లాట్ ఫామ్, రిక్షా కార్మికులు సైతం ఏడు మంది ఉంటే యూనియన్ స్థాపించు కునే హక్కు ఉందని అన్నారు. కార్మిక కోడ్స్ లో ఆ సౌకర్యం లేకుండా చేశారని విమర్శించారు. దక్షిణం నాలుగు లేబర్ కోర్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో, మోటార్, మెకానిక్ ఎలక్ట్రికల్, బి ఓ సి, స్కీం అసంఘటిత కార్మికులు జీవించే హక్కులు పరిరక్షణ కోసం కార్మిక లోకం పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో డిఎస్పి ఆఫీస్ సెంటర్ నుండి ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం మీదుగా బస్టాండ్ సెంటర్ ఎల్ఐసి సెంటర్ మీద ఆర్డిఓ ఆఫీస్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్ డి పి ఓ ఆఫీసు వద్ద ధర్నా చేసి ఆర్డిఓ ఆఫీస్ లో మెమోరాండం సమర్పించారు ఈ సంద ర్భంగా జరిగినటువంటి సభలో ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షురాలు, ఏపీ ప్రగతిశీల అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయ కురాలు మద్దాల మంగతాయారు మాట్లా డుతూ చేయాలని అంగన్వాడిలకు 26 వేల రూపాయలకు జీతాలు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రాడ్యుటీ



ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు కార్మికుల పరిష్కారం చేయకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఉద్యమిస్తుందని ఆమె హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం చంద్రరావు, రాము, నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ ప్లంబర్స్ యూనియన్ అధ్యక్షులు, ఐఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రొంగల హరీష్ కుమార్, గౌరవాధ్యక్షులు పద్దాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరపట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వి బ్రహ్మం, ఎస్ శ్రీనివాస్, కోశాధికారి చిన్నప్ప శ్రీనివాస్, గోదావరి ఇసుక కార్మిక సంఘం నాయకుడు దుర్గాప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు ఈమని మల్లిక, కడియం కుమారి తది తరులు మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కారం చేయకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు తోట రామ కృష్ణ ను వైకాపా రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) గా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తోట రామకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు, పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సిఫార్సుతో రీజనల్ కోఆర్డినేటర్ పెద్దలు బొత్స సత్యనారాయణ,పెద్దలు పిఎసి సభ్యులు మా గురువు ముద్రగడ పద్మనాభం,జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆశీస్సులతో నన్ను రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటుగా) నియమించడం జరిగింది. నేను పార్టీ కి చేస్తున్న సేవని గుర్తించి నాకు ఉన్నత పదవి అప్పగించడం చాలా సంతోషకరం. వచ్చేది కార్యకర్త ప్రభుత్వం అనడానికి నా రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) పదవి ఒక ఉదాహరణ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి .నా లాంటి నియోజకవర్గ నాయకుడిని రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం చాలా సంతోషకరం అని అలాగే అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి,రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ,కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకటరావు, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పీఏసీ సభ్యులు పెద్దలు ముద్రగడ పద్మనాభం,జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసేవరకు శక్తి వంచం లేకుండా కృషి చేస్తాను అని తెలిపారు తోటరామకృష్ణ కి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నక్కా వెంకటేశ్వరరావు నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి:తూర్పు గోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా కమిటీలో తాళ్లపూడి కి చెందిన నక్క వెంకటేశ్వరావు ను నియామకం చేశారు. జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకులు నక్కా వెంకటేశ్వరరావు గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు తగరం సురేష్ బాబు, జిల్లా బీజేపీ అధ్యక్షులు ఫిక్కి నాగేంద్ర ల చేతులు మీదుగా అధికారికంగా ధృవీకరణ పత్రాన్ని అంద చేశారు.వెంకటేశ్వరరావు నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, దళిత వర్గాల సమస్యల పరిష్కారానికి వెంకటేశ్వరరావు కృషి చేస్తారని సురేష్ బాబు ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జిల్లా నాయకత్వానికి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఆర్టిఐ చట్టంపై అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు లో మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్ హాల్ నందుజై ఆంధ్ర మరియు మానవ హక్కుల చట్టాల పై....ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టిఐ చట్టం 2005 పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు.... పురపాలక సంఘం చైర్ పర్సన్ భావన రత్నకుమారి... సీనియర్ నాయకులు భావన రాజేష్... జై ఆంధ్ర (జై భారత్) వ్యవస్థాపకులు బీహెచ్ సుమిత్రానందన్... జాతీయ అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్.. డాక్టర్.రమేష్ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాకుమాను వెంకట వేణు వీరిరువురు మాట్లాడుతూ...ఆర్టిఏ చట్టం 2005 మీద అవగాహన అవసరమని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ చట్టం 2005 బోర్డులు ఉండాలని మరియు కోరిన సమాచారము నిర్ణయత గడువు 30 రోజులు ఇవ్వాలని అధికారులను కోరారు....ఈ కార్యక్రమంలో జై ఆంధ్ర జై భారత్ జాతీయ సలహాదారుల సభ్యులు.. తమరాపు సత్యనారాయణ... జై ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు.. ప్రసాదం శివ.. జై ఆంధ్ర రాష్ట్ర కమిటీ నెంబర్ ప్రసాదం వెంకట్.. అవగాహన సదస్సు లో అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అద్వర్యం లో ఈ నెల 17 న అన్నదేవరపేట లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత చైర్మన్ సింహాద్రి జనార్ధన్ రావు వెల్లడించారు. ఈ మేరకు కరపత్రిక, బ్యానర్ ను ఆవిష్కరించారు. మానవత సేవ సంస్థ మరియు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈనెల 17న అన్నదేవరపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల అబ్దుల్ కలాం హైస్కూల్లో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



## కార్మిక నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి సిఐటియు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ పలు కార్మిక సంఘాలు ఇచ్చిన ఒక రోజు సమ్మె తాళ్లపూడి మండలం లో విజయ వంతంగా జరిగింది. సిఐటియు అనుబంధ సంస్థలైన రైస్ మిల్లు కార్మికులు, ఆశ, అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో ఈ సమ్మె జరిగింది. తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం నుండి పైడిమెట్ట వై జంక్షన్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. పలు ప్రదేశాలలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన సమ్మె కార్యక్రమాల్లో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి. నరసింహమూర్తి, మండల అంగన్వాడి నాయకురాలు భాస్కరం, రమణ, సుజాత, భావన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు ఉస్సే కేదార్, కార్యదర్శి అడ్డాల చిన్న, తదితరులు పాల్గొన్నారు.





# ఒమన్?పై శ్రీలంక 105 పరుగుల తేడాతో భారీ విజయం
# టీ20 వరల్డ్?కప్?లో శ్రీలంక వరుసగా రెండో విజయం




టీ20 వరల్డ్?కప్?లో శ్రీలంక వరుసగా రెండో విజయం నమోదు చేసింది. కొలంబో వేదికగా ఒమన్?తో గురువారం జరిగిన మ్యాచ్?లో 105 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. లంక నిర్దేశించిన 226 పరుగుల ఛేదనలో ఒమన్ తేలిపోయింది. లంక బౌలర్లు విజృభించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులే చేయగలిగింది. దుష్మంత చమీర, మహీష్ తీక్షణ చెరో 2, దునిత్ వెల్లలాగే, డాసున్ హేమంత, కామిందు మెండిస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఒమన్ పవర్? ప్లే లోనే ఒమన్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆమిర్ ఖలీమ్ (6 పరుగులు), జితేందర్ సింగ్ (1 పరుగు), హమ్మద్ మీర్జా (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అప్పుడు క్రీజులోకి వచ్చిన మహ్మద్ నదీమ్, వాసిమ్?తో కలిసి వికెట్ల పతనాన్ని కాసేపు అడ్డుకున్నాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్?కు 42 పరుగులు జోడించారు. అయితే 11.5 వద్ద వాసిమ్?ను తీక్షణ ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో తొలి బంతికే వినాయక్ శుక్లా (1 పరుగు) ఔట్ అయ్యాడు. ఇక ఒమన్?లో నదీమ్? ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. కానీ, నదీమ్ కావాల్సినంత వేగాంగా పరుగులు చేయలేదు. అతడు ఈ ఇన్నింగ్స్?లో 56 బంతులు ఆడినప్పటికీ చేసింది 53 పరుగులే. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్స్? ఉన్నాయి. వాసిమ్ అలీ (27 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు మినహా మిగిలిన బ్యాటర్లెవరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివర్లో వికెట్లు పడుతున్న నదీమ్ క్రీజులో నిలబడి తమ జట్టును ఆలౌట్ గండం నుంచి తప్పించాడు.కాగా, టీ20ల్లో పరుగులు పరంగా ఇది శ్రీలంకకు రెండో అతిపెద్ద విజయం. 2007 వరల్డ్?కప్?లో కెన్యాపై 172 పరుగుల భారీ తేడాతో లంక నెగ్గింది. పరుగుల పరంగా లంక జట్టుకు ఇదే భారీ విజయం. అటు ఒమన్?కు ఇదే అతి ఘోర ఓటమి. పొట్టి ఫార్మాట్?లో 100కు పైగా పరుగుల తేడాతో ఓడిపోవడం ఇదే తొలిసారి. గతంలో ఒమన్ 2025 ఆసియా కప్?లో పాక్?పై 93 రన్స్?తో ఓడింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (61 పరుగులు, 45 బంతుల్లో), పవన్ రత్నాయకే (60 పరుగులు, 28 బంతుల్లో; 8ఇ4, 1ఇ6), డాసున్ శనక (50 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. ఒమన్ బౌలర్లలో జితేన్ రామ్?నంది 2, సఫ్యాన్ మహ్మద్, జయ్ ఒడెద్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.ఈ టోర్నీలో లంకకు ఇది వరుసగా రెండో విజయం. తొలుత ఐర్లాండ్?పై గెలిచిన లంక, తాజాగా ఒమన్?పై విక్టరీ కొట్టింది. దీంతో గ్రూప్ బీలో 4 పాయింట్లతో టాప్?లో ఉంది. ఇక శ్రీలంక తదుపరి మ్యాచ్?లో ఆస్ట్రేలియా (ఫిబ్రవరి 16), జింబాబ్వే (ఫిబ్రవరి 19) ఆడాల్సి ఉంది.



# భారత క్రికెటర్ల వాచ్‌ల విలువ కాదు పాక్ ఆటగాళ్ల నెట్‌వర్త్..?
# షోయబ్ అక్తర్ మాట్లాడినట్లు వైరల్‌గా మారిన ట్వీట్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్-పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌పై నెలకొన్న సందిగ్ధతకు ఐసీసీ తెరదించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్.. ఐసీసీ ఆంక్షలకు తలొగ్గి తమ నిర్ణయాన్ని మార్చుకుంది. భద్రతా కారణాలతో టీ20 ప్రపంచకప్ 2026 నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోమని ఐసీసీ హామీ ఇవ్వడంతో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు పాకిస్థాన్ సిద్ధమైంది.భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా పీసీబీ డిమాండ్ చేయగా.. ఐసీసీ తిరస్కరించింది. తమ పరిధిలో లేని వ్యవహారమని, బీసీసీఐని ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడమని ఆదేశించలేమని స్పష్టం చేసింది. మిత్ర దేశాల విజ్ఞప్తుల నేపథ్యంలో బాయ్‌కట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది.దాంతో ఆదివారం(ఫిబ్రవరి 15) కొలంబో వేదికగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. పాకిస్థాన్ బాయ్‌కాట్ డ్రామా నేపథ్యంలో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొలంబో పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉండటం.. పాకిస్థాన్‌లో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం ఈ మ్యాచ్‌పై హైప్‌ను క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీక్ అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో భారత్‌కు గట్టి పోటీ ఎదురవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది.అయితే ఈ చర్చ మధ్యలో కొన్ని ఫేక్ ట్వీట్స్, కామెంట్స్ కూడా నెటిజన్లను అయోమయానికి గురి చేస్తున్నాయి. భారత్‌తో పాకిస్థాన్ జట్టును పోల్చడం సరికాదని, భారత ఆటగాళ్ల వాచీల ధర అంత కూడా పాక్ ఆటగాళ్ల సంపాదన ఉండదని షోయబ్ అక్తర్ మాట్లాడినట్లు ఓ ఫేక్ ట్వీట్ వైరల్‌గా మారింది.భారత ఆటగాళ్లతో పాకిస్థాన్ ప్లేయర్లను అస్సలు పోల్చలేరు. మా క్రికెటర్ల నెట్‌వర్త్ భారత ఆటగాళ్లు వాడే ఖరీదైన వాచులతో సమానం.'అని షోయబ్ అక్తర్.. ఓ ప్రముఖ భారత న్యూస్ ఛానెల్‌తో అన్నట్లు ఓ ఫేక్ ట్వీట్ వైరల్‌గా మారింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. ఈ కామెంట్స్‌ను అక్తర్ ఎక్కడా అనలేదు. పాకిస్థాన్‌పై ఉన్న కోపంతో ఓ భారత నెటిజన్ క్రియేట్ చేసిన పోస్ట్ అని ఈ విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఎక్స్ ఏఐ చాట్‌బాట్ గ్రోక్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఇది నకిలీ పోస్ట్ అని తేల్చింది. మెగా టోర్నీల్లో పాకిస్థాన్‌పై భారత్‌దే పైచేయిగా ఉంది. ఆసియా కప్ 2025 టోర్నీలో మూడు మ్యాచ్‌లకు మూడింటిలోనూ భారత్‌పై పాకిస్థాన్ ఓటమిపాలైంది.

# హార్దిక్ పాండ్యా రికార్డుకు గురిపెట్టిన వైభవ్ సూర్యవంశీ..



ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే క్రికెట్ అభిమానులకు అసలైన మజా ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. ఒకప్పుడు హార్దిక్ పాండ్యా ఒకే ఇన్నింగ్స్‌లో 20 సిక్సర్లు బాది సృష్టించిన సునామీ గుర్తు ఉండే ఉంటుంది. ఇప్పుడు అదే టోర్నమెంట్‌లో ఈ చిచ్చరపిడుగు తన ప్రతాపం చూపించబోతున్నాడు. ఫిబ్రవరి 23 నుంచి ముంబైలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్?లో వైభవ్ ఆడటం దాదాపు ఖాయమైంది. డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్ అంటేనే స్టార్ ప్లేయర్లకు అడ్డా. 2020లో గాయం నుంచి కోలుకున్న తర్వాత హార్దిక్ పాండ్యా ఇదే టోర్నీలో విశ్వరూపం చూపించాడు. కేవలం 55 బంతుల్లో 20 సిక్సర్లు, 6 ఫోర్లతో 158 పరుగులు చేసి క్రికెట్ లోకాన్ని ఆశ్చర్యపరిచాడు. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే రెండు సెంచరీలు బాదిన పాండ్యా, అప్పట్లో ఈ టోర్నీ స్థాయిని అమాంతం పెంచేశాడు. ఇప్పుడు అదే వేదికపై వైభవ్ సూర్యవంశీ తన సత్తా చాటబోతున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోవడానికి బలమైన కారణం ఉంది. ఇటీవల ముగిసిన అండర్-19 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు బాది సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ఇప్పటికే అండర్-19 క్రికెట్‌లో రెండు సెంచరీలు సాధించిన వైభవ్, ఇప్పుడు సీనియర్ ప్లేయర్లతో తలపడేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడనున్న వైభవ్, దానికి ముందు ఈ టోర్నీని ఒక వార్మప్ సెషన్‌గా భావిస్తున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. వైభవ్ ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఆధ్వర్యంలో తాళేగావ్‌లో జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఉన్నాడు. ఈ క్యాంప్ ఫిబ్రవరి 21న ముగియనుంది. ఆ తర్వాత తన స్వస్థలానికి వెళ్లి, తిరిగి ముంబై చేరుకుని డీవై పాటిల్ టోర్నీలో పాల్గొంటాడు. 16 జట్లు తలపడే ఈ టోర్నమెంట్‌లో వైభవ్ ప్రదర్శనను ఐపీఎల్ ఫ్రాంచైజీలు కూడా నిశితంగా గమనించనున్నాయి. డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్ 2003లో ప్రారంభమైంది. దేశంలోని అత్యంత పురాతనమైన, క్రేజీ టీ20 టోర్నమెంట్లలో ఇది ఒకటి. గత 23 ఏళ్లుగా ఈ టోర్నీ ఎంతో మంది యువ ప్రతిభావంతులను వెలుగులోకి తెచ్చింది. రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ వంటి దిగ్గజాలు కూడా ఒకప్పుడు ఇక్కడ ఆడినవారే. ఇప్పుడు 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ ఇక్కడ సత్తా చాటితే, ఐపీఎల్ 2026లో అతనే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవడం ఖాయం.



# సూపర్-8 రేసులో వెనుకబడ్డ ఇంగ్లాండ్

టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. ప్రతి మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టిక తలకిందులవుతోంది. ఫిబ్రవరి 11న జరిగిన కీలక పోరులో వెస్టిండీస్ చేతిలో ఇంగ్లాండ్ ఓడిపోవడంతో సూపర్-8 ఈక్వేషన్స్ పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్లుగా వెలిగిన ఇంగ్లాండ్ టీమ్, ఇప్పుడు తదుపరి రౌండ్‌కు చేరుతుందా లేదా అన్న ఆందోళనలో పడిపోయింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. దీంతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన వెస్టిండీస్ 4 పాయింట్లతో గ్రూప్-సిలో అగ్రస్థానంలో నిలిచింది. ఇంగ్లాండ్ పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచి, ఒకటి ఓడిపోయినప్పటికీ.. రన్ రేట్ తక్కువగా ఉండటంతో స్కాట్లాండ్ కంటే వెనుకబడి మూడో స్థానంలో ఉంది. సూపర్-8కి వెళ్లాలంటే ఇంగ్లాండ్ ఇకపై ప్రతి మ్యాచ్ గెలవడమే కాకుండా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ చరిత్రలోనే నిలిచిపోతుంది. నిర్ణీత సమయంలో స్కోర్లు సమం కావడంతో ఏకంగా రెండు సూపర్ ఓవర్లు ఆడాల్సి వచ్చింది. చివరకు సౌతాఫ్రికా విజయం సాధించినా.. పాయింట్ల పట్టికలో మాత్రం రెండో స్థానానికే పరిమితమైంది. న్యూజిలాండ్ (ం1.919) రన్ రేట్ సౌతాఫ్రికా (ం1.425) కంటే మెరుగ్గా ఉండటంతో కివీస్ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు ఈ ఓటమి పెద్ద దెబ్బ అనే చెప్పాలి.గ్రూప్-బిలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్‌లోనే భారీ విజయాన్ని అందుకొని పాయింట్ల పట్టికలో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇతర జట్లతో పోలిస్తే ఆసీస్ రన్ రేట్ అత్యధికంగా ఉండటంతో ప్రస్తుతానికి ఆ గ్రూప్‌లో వాళ్లే బాస్‌లా కనిపిస్తున్నారు. ఇక్కడ కూడా సూపర్-8 రేసు కోసం తీవ్రమైన పోటీ నెలకొంది.ప్రస్తుతానికి గ్రూప్-ఏలో పాకిస్థాన్ రెండు మ్యాచ్‌లకు రెండు గెలిచి 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అయితే టీమిండియా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడి విజయం సాధించింది. నేడు నమీబియాతో జరగబోయే మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధిస్తే, పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది. ఎందుకంటే భారత నెట్ రన్ రేట్ పాక్ కంటే చాలా మెరుగ్గా ఉంది. ఈ పోరు సూపర్-8 గ్రూపింగ్స్‌లో కూడా కీలకం కానుంది.

# పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు అభిషేక్ శర్మ దూరం?



టీ20 ప్రపంచ కప్ 2026 భారత్ తన రెండో మ్యాచ్ ఆడుతోంది. మొదటి మ్యాచ్‌లో అమెరికాపై విజయం సాధించింది. ఇప్పుడు రెండో మ్యాచ్ నమీబియాతో తలపడుతోంది. మొదటి మ్యాచ్‌లో తొలి బంతికే అవుట్ అయిన అభిషేక్ శర్మ ఆరోగ్యం ఇప్పుడు టీమిండియాను టెన్షన్ పెడుతోంది. అభిషేక్ కడుపు సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఇప్పుడు, నమీబియాతో జరిగే రెండో మ్యాచ్ కోసం అభిషేక్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కలేదు. మ్యాచ్‌కు ముందు టాస్ సందర్భంగా, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అభిషేక్ శర్మ ఆరోగ్యం గురించి అప్‌డేట్ ఇచ్చాడు. సూర్య అప్‌డేట్ అభిమానులకు నిజంగా షాక్‌కి గురి చేసింది. పాకిస్తాన్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు అభిషేక్ కూడా దూరంగా ఉండవచ్చని అతను చెప్పడం ఆందోళనకలిగిస్తోంది. టాస్ తర్వాత అభిషేక్ ఆరోగ్యం గురించి అడిగిన ప్రశ్నకు సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, "అభిషేక్ ఇంకా బాగా లేదు. అతను ఒకటి లేదా రెండు మ్యాచ్‌లకు దూరమవుతాడు" అని అన్నారు. సూర్య ప్రకటన స్పష్టంగా అర్థం ఏమిటంటే, నమీబియా తర్వాత, పాకిస్తాన్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు కూడా అభిషేక్ దూరమవవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15 ఆదివారం శ్రీలంకలోని కొలంబోలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు అభిషేక్ తిరిగి వస్తాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. టోర్నమెంట్‌లో భారత్ ప్రధాన ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ. అతని స్థానంలో ఓపెనింగ్ వస్తున్న సంజూ శాంసన్ ఫామ్‌లో లేడు. ఆయన ధాటిగా ఆడటానికి పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. అయితే, అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ విఫలమయ్యాడు. ఖాతా తెరవకుండానే మొదటి బంతికే ఔటయ్యాడు. అయినప్పటికీ, పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ ఉండటం టీమ్ ఇండియాకు పెద్ద ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ సూర్య చెప్పినదే నిజమైతే కచ్చితంగా భారత్‌కు మానసికంగా దెబ్బ తగిలినట్టే. 2025 ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై అభిషేక్ విధ్వంసకరమైన బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు పాకిస్తాన్‌పైనే కాకుండా ఆ వరల్డ్‌కప్ మొత్తంలో అభిషేక్ ధాటిగా ఆడటం భారత్‌కు చాలా అవసరం.

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు




టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్-అర్జున్ సంగీతాన్ని అందించారు.



# అప్పలసూరిగా జగపతిబాబు

ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.






# సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్

వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷–లక్లైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.




# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్

స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# విజయ్ దేవరకొండ పెళ్లి ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.